# 'రచన' రజతోత్సవ సంవత్సర సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ 'రచన' చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి 'రచన' తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని 'వేలు' పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"**
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

సంపుటి : 16
సంచిక : 1
ఏప్రిల్ : 2016

రచన ఇంటింటిపత్రిక

287

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం :: శ్రీరామ పట్టాభిషేకం :: చిత్రకారుడు : కేశవ్ (1991)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

**సంపాదకీయం..... 5**

'బాపు స్మరణీయం'

పేజీలు : 89 - 98

**సీరియల్ రచనలు**

హలో... లక్షణా! - వసుంధర 11
అనూహ్య పెళ్ళి - సలీం 48

**శీర్షికలు**

కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ - 287 నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం - వసుంధర 40

**కథలు**

వల(యం) - మద్దాళి నిర్మల 23
కథాపీఠం కథ ...
నాలుగు మెతుకులు - ఎనుగంటి వేణుగోపాల్ 28
'జ్యోతి' బహుమతి కథాపురస్కారం పొందిన కథ :
సుకృత - డా॥ పర్చా అంజనీదేవి 34
పానకంలో కనకం - మంత్రవాది మహేశ్వర్ 45
తడి - 'శివ్' 68
కథాపీఠం కథ ...
మా మల్లవరం మావయ్య - సింహప్రసాద్ 66
మరో గొలుసు పంపిణీ పథకం - అంబల్ల జనార్దన్ 78
ఆనాటి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథ • అలనాటి ఆణిముత్యాలు...
జనస్థానం - వాసిష్ఠ 89

వచ్చే సంచికలో కథకులు ..........

జి.యస్. లక్ష్మి : గండికోట వారిజ : భమిడిపాటి గౌరీశంకర్ తదితరులు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా





**'రచన' కార్యాలయం**

**చిరునామా**

1-9-286/2/పి : విద్యానగర్

(రాంనగర్ గుండు దగ్గిర)

హైదరాబాద్ -500 044

ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

***సంపాదకుడు***

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**నా** హైస్కూలు చదువు తెలుగు మాధ్యమంలోనే సాగింది. మా ఇంగ్లీషు మేస్టారు శ్రీ గాలి వెంకటేశ్వరరావుగారి దగ్గిర ప్రైవేటుకు రాత్రుళ్లు లాంతరు పట్టుకొని వెళ్లడం ఇప్పటికీ బాగా గుర్తు! 'ఇంగ్లీషు బాగా రావాలంటే హిందూ పేపర్ చదవండిరా' అని ఆయన చేసిన హితోపదేశం ఆ రోజుల్లోనే ఆచరణలో పెట్టడం జరిగింది – జిల్లా గ్రంథాలయం సౌజన్యంతో. ఈ నాటికీ ఆ అలవాటు కొనసాగుతూనే వస్తోంది. ఆ కారణంగా వ్యక్తిగతంగా పరిచయం లేకపోయినా కార్టూనిస్ట్ 'కేశవ్'గారు ఆత్మీయులు! ఇటీవలే రచయిత్రి శ్రీమతి శశి సారదిగారి నుంచి 'శ్రీరామ పట్టాభిషేకం' బొమ్మ అందింది. 'చాలా విలక్షణంగా ఉంది... ఎవరిదబ్బా' అని సూక్ష్మంగా పరిశీలిస్తే చిత్రకారుని సంతకం లీలామాత్రంగా అవగతమైంది. మరింతగా ఆరా తియ్యగా kamadenu.blogspot.com ద్వారా అంతర్జాలంలో 'అయోధ్య పెయింటింగ్'గా హల్‌చల్ చేస్తోందని తేలింది. ఆ బ్లాగ్ చూడగా అది 'కేశవ్'గారి పెయింటింగ్ అని నిర్ధారణ అయింది. 1992–93లలో 'రచన'లో బొమ్మలు వేసిన మిత్రుడు, 'ది హిందు'లోని మరో కార్టూనిస్ట్ సురేంద్ర ద్వారా శ్రీరామ పట్టాభిషేకం బొమ్మను 'రచన'లో ప్రచురించడానికి 'కేశవ్'గారి అనుమతి తీసుకోవడం జరిగింది. సురేంద్రగారి మాటల్లో 'కేశవ్'గారి ఈ చిత్రరచన గురించి :

'ది హిందు' కార్టూనిస్టుగా కేశవ్ సుప్రసిద్ధులు!

ఆయనలో గొప్ప పెయింటర్ ఉన్నాడని ఇంటర్నెట్, ఫేస్ బుక్ వచ్చాకగానీ చాలామందికి తెలీదు.

రాముడన్నా, రవివర్మ అన్నా ఎంతో భక్తీ, గౌరవం!

రవివర్మ శైలి అనుకరిస్తూ ఎన్నో బొమ్మలు వేశారు.

కొన్నేళ్లపాటు 'మాస్టర్స్' మైఖెలాంజెలో, డావిన్సీల పెయింటింగ్స్ స్టడీ చేశారు.

శ్రీరామ పట్టాభిషేకం పెయింటింగ్‌లో ఆ రెండు ప్రభావాలూ కన్పిస్తాయి.

ఎవరికైనా వెంటనే, 'అరె... ఇది రవివర్మ పెయింటింగ్ లాగుందే' అనిపిస్తుంది.

లక్ష్మణుడ్ని జాగ్రత్తగా చూడండి... ఆయన ఎవరో కాదు... పట్టుపంచె కట్టిన మైఖెలాంజెలో 'డేవిడ్'!

మూడున్నర X మూడు అడుగుల ఈ పెయింటింగ్ ఏకబిగిన వేసింది కాదు. వీలున్నప్పుడల్లా చేసిన ఈ చిత్రం పూర్తవడానికి నాలుగేళ్లు పట్టింది.

అయినా ఆయనకు తృప్తి లేదు.

దీనికి ముందు ఒకసారి, తర్వాత ఇంకోసారి శ్రీరామ పట్టాభిషేకం చిత్రించారు. ఇప్పుడు మళ్లీ మరోసారి చిత్రించాలనే ఆలోచనలో ఉన్నారు.

'శ్రీరామనామమెంతో మధురం' అన్నట్లుగానే ఎన్నిసార్లు శ్రీరామ పట్టాభిషేకం చిత్రించినా తనివి తీరదేమో!

బాపు చూడని శ్రీరాముడి పెయింటింగ్ ఉంటుందా?!

కేశవ్ ఇంటికి వెళ్లి మరీ చూశారు.

ఒకసారి నమస్కారం పెట్టి ఊరుకున్నారు.

*ఆయనంతే....!*

నచ్చకపోతే ఏమీ మాట్లాడరు.

బాగా నచ్చితే ఒక నమస్కారం పెట్టి ఊరుకుంటారు!

బాపుగారు మెచ్చిన 'కేశవ్'గారి 'శ్రీరామ పట్టాభిషేకం' చిత్రమే ఈ నెల ముఖచిత్రం! పట్టాభిషేకం తర్వాత సీతాదేవి ఇచ్చిన ముత్యాల హారాన్ని పరిశీలిస్తున్న హనుమ రూపం మరీ ప్రత్యేకం! దీనికి ముందు, తర్వాత 'కేశవ్'గారు చిత్రించిన 'శ్రీరామ పట్టాభిషేకం' చిత్రాలు 2, 99 పేజీలలో ప్రచురిస్తున్నాం. పరిశీలించి చూడండి... మూడు చిత్రాల్లోని వైవిధ్యం అవగతమౌతుంది!

రామాయణంలోని అతి ముఖ్యమైన పర్ణశాల, వారధి నిర్మాణాల గురించి తెలియజెప్పే 'వసిష్ఠ'గారి 'జనస్థానం' కథ ఈ నెల ప్రత్యేకం! ఆ కథలోని నీలి వర్ణన చదువుతూ బాపు బొమ్మను గమనించండి... మీ మనసు ఆహ్లాదమౌతుంది!

287

*ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!*

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

# “మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???”

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే ‘రచన’ సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును ‘రచన’ భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే  కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**‘రచన’ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ‘రచన’ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట ‘రచన’ అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

287 (ఏప్రిల్, 2016) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి ‘మోపెడు’తో సరిపెట్టుకోదు - ‘విమాన’ మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ ‘ఐడి’లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– *సంపాదకుడు*

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

రేఖాచిత్రం

## పోస్ట్ బాక్స్



ఎండా, వానా, రాత్రీ, పగలూ అన్నిటికీ అతీతంగా
వీధి చివర ఒంటరిగా నిల్చుంటుంది,
నోటికి తాళం వేసి ఉన్నా
నిరంతరం హృదయ గవాక్షం తెరిచే ఉంటుంది!
రెక్కలొచ్చి ఎగిరిపోయిన సంతానంకోసం
దిగులుగా ఎదురుచూసే ముసలి తల్లి మూగవేదనలూ,
ఎక్కడో కలిసి, ఎప్పుడో విడిపోయిన
స్నేహపు అడుగుజాడలకై వెదికే ఏకాకి మౌనరాగాలూ,
ఊహ తెలిసిన వద్దనుంచీ పోగు చేసుకున్న విజ్ఞానం
పిడికెడు మెతుకులు పంచాలని
అభ్యర్థించే నిరుద్యోగి నివేదనలూ....
ఇంకా ఎన్నెన్నో -
వీడ్కోలూ, కలయికలూ
పగిలిన స్వప్నాలూ, వెలిగిన స్వర్గాలూ....
అక్షర రూపం దాల్చిన దేనికైనా
ఆప్యాయంగా ఎదలో ఆశ్రయమిస్తుంది,
ప్రతిదినం మరోభావ పరంపర కోసం
నిరీక్షిస్తుంటుంది!!

*(మార్చి, 1999)*

# సుకృత

**లక్ష్యమే జగం అనుకునేవారు గుర్తించాల్సిన ముఖ్య విషయం - జగమే మాయ!**

– వసుంధర

**అం**తర్జాలంలో తల దూర్చింది అరవింద.

పాతకాలపు టేకు బల్ల మీద కొత్తకాలపు ఇంటర్నెట్ డబ్బా.... కుడి, ఎడమ పొరపాటు లేకుండా పుస్తకాలు పర్వతాల్లా ఒంకరటింకరగా ఒకదానిమీద ఒకటి పెట్టి ఉన్నాయ్. కంటిచూపు అటూ ఇటూ మారినా దడదడా పడేట్లున్నాయ్.

అరవింద చేతి వేళ్ళు టైప్ చేస్తూ పోతున్నాయ్. ఏవోవో ప్రశ్నలు! కొన్నిటికి జవాబులు దొరుకుతున్నాయి, కొన్నిటికి దొరకటం లేదు. రిఫరెన్సు పుస్తకాల్లో కావలసినచోట గుర్తులు పెడుతున్నది. మెదడు మెత్తబడే వరకూ చదివింది. ఆ రోజుకు గట్టిగా గాలి పీల్చుకుంది.

*లక్ష్యం!*

*గమ్యం!*

*ఎయిమ్!*

*గోల్!*

పల్చని ఆకుపచ్చ రంగులో సముద్రం అంచున గంధం అలికినట్లుగా ఉన్న ఇసుక దిబ్బలు నీ 'లక్ష్యం' ఆ హారై జన్‌ను చేరడమే అంటున్నట్లున్నది.

తల విసురుకుంది అరవింద.

రెండు మూడు ఇటుకలు పెట్టిన చిన్న గోడ... దాన్ని ఆనుకొని పెద్ద గోడ... అవి ఒక బురుజు గోడలు... గోడల మధ్యలో నుండి రావిచెట్టు మొలచి ఉన్నది. కొమ్మల వెనకగా సూర్యకిరణాలు... రావి ఆకుల మీద పడి వజ్రాల్లా మెరుస్తున్నాయ్.

నీ 'ఎయిమ్' ఆ బురుజు గోడలెక్కి ఆ వజ్రాలను ఏరుకోవడమే అన్నట్లున్నది ఆ దృశ్యం.

కంటి ముందు దృశ్యమాలికలు మారుతున్నాయి. తను పరుగెడుతున్నట్లు... 'గోల్' చేరేలోపు ఏదో రూపం అడ్డం వస్తున్నట్లు... ఆ రూపం సరిగా లేదు... ఊహించుకుందామన్నా. ఏమిటి? తను 'గోల్' చేరలేదా? అడ్డు వచ్చేదేమిటి? నీవు 'గోల్' చేరలేవు అనే 'హింట్' కాదు కదా? ఆ అడ్డం వచ్చిన రూపం ఏ అవాంతరం సృష్టించబోతున్నది? ...ప్చ్! ... నిద్రలేమి కావచ్చు. పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తున్నాయి.

విరబోసుకున్న జుట్టును అల్లి ముడి వేసుకున్నది అరవింద.

లేచి వాష్ బేసిన్ దగ్గరకు వెళ్ళి చల్లటి నీళ్ళతో ముఖం కడుక్కుంది. కుర్చీలో కూర్చుని, వెన్ను విరుచుకుని చేతులు పైకెత్తి తల వెనక్కు పట్టుకొని, ఒక్క నిముషం రెస్ట్ తీసుకుంది. మళ్లీ జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు పట్టుకుంది.

అరవింద తపస్సంతా అమ్మా నాన్నల కోరిక తీర్చడానికే!

ఆ కోరిక మనసులో నాటి నాన్న పోయారు. నాన్న పోయింతర్వాత అమ్మ కోరిక దృఢంగా అయింది.

'ఎలాగైనా మీ నాన్నగారు కలగన్న చదువు చదవాల్సిందే'నంది.

ప్రతి తల్లి తండ్రులూ పిల్లల ఉన్నతి కొరకు శ్రమ పడుతూనే ఉంటారు.

'కూలీ' తన కొడుకు చదువుకోవాలనుకొంటాడు.

కొద్దిగానయినా చదువుకున్న తండ్రి తన పిల్లలు పెద్ద చదువులు చదవాలని, పెద్ద ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరుకుంటాడు.

ఏ ప్రొఫెషన్‌లో ఉన్నా తమకన్నా పిల్లలు ఎదగాలని, విదేశాలకు ఎగరాలనే ఊహించుకుంటారు.

## డా॥ పద్మ అండినీదేవి

## యద్దనపూడి సులోచనారాణి అందజేస్తున్న

## 'జ్యోతి బహుమతి' కథాపురస్కారం!

సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిగారు
ప్రతి సంవత్సరం ఒక వర్ధమాన రచయిత్రికి రు.1,116/-
'జ్యోతి బహుమతి' పేరిట కథాపురస్కారం ఇవ్వ సంకల్పించారు.
పురస్కారం పొందిన కథారచయిత్రి కథ అవకాశం ఉన్న మేరకు
శ్రీరామనవమి సంచికలో ప్రచురింపబడుతుంటుంది.
2016 సంవత్సరానికి డా॥ పర్చా అంజనీదేవిగారు ఈ పురస్కారం అందుకొంటున్నారు.
'జ్యోతి బహుమతి' పొందిన పురస్కారగ్రహీతకు రచనాభినందనలు!

ఇక్కడ అరవింద కొడుకులా పెంచబడిన కూతురు. తల్లి వసుధకు పేగు ప్రేమ బంధం.

మూడు నెలల క్రితమే యు.పి.ఎస్.సి. నోటిఫికేషన్ వచ్చింది... ఎనీ గ్రాడ్యుయేట్ కెన్ ఎప్లై అని.

ఎంట్రన్స్‌లో మంచి మార్కులొచ్చాయి. మెడిసిన్‌కు పోతానంటే 'ఉహూ' అంది తల్లి.

'నీకు వంద శాతం మెడిసిన్ చదవాలని లేదుగా! ఇంకో కోర్సు వైపు కూడా చూస్తున్నావుగా! అయినా నీవు మెడిసిన్ చేస్తే నీవు సహాయం చేసే సమాజం చిన్నదిగా ఉంటుంది నీ పరిధిలో. అదే ఈ చదువు చదివి గెలిస్తే నీవు సేవ చేసే సమాజం చాలా విస్తృతంగా ఉంటుంది.

'దేన్నయినా ఆసక్తితో చదవడం, మెదడులో నిక్షిప్తం చేసుకోవడం ముఖ్యం. గుడ్డెద్దు చేలో పడ్డట్లు కాకుండా, ఎనలిటికల్‌గా, విమర్శనాత్మకంగా చదవాలి. అలా అయితేనే ప్రతి అక్షరం గుర్తుంటుంది. ఎదుటివారు ప్రశ్నిస్తే, జవాబు భిన్నంగా, విశదంగా కొత్త కోణంలో చెప్పాలి... చెప్పగలగాలి'

బిడ్డ సామర్థ్యాన్ని ఎత్తుగా ఊహించుకుని సలహాలు ఇచ్చింది వసుధ.

సెకండ్ ఫారమ్ పాసయిన తల్లిలో నిగూఢంగా దాగి ఉన్న విజ్ఞానం అబ్బుర పరిచింది అరవిందను.

'అమ్మా! నీ ఆలోచనలు, సలహాలు నా మెదడులో నిక్షిప్తం చేసుకున్నాను... సరేనా?'

మనసులో తల్లి రూపాన్నీ, విజ్ఞానాన్నీ పొందుపరుచుకొని పరీక్షకు ప్రిపేర్ అవడానికి... మౌఖిక ప్రశ్నలు కొన్ని సాల్వ్ చేసుకోవడానికి కంప్యూటర్ ముందు కూలబడింది అరవింద.

అనుకున్న రోజు రానే వచ్చింది.

అరవింద చేతికున్న నల్ల బెల్ట్ వాచి తీసేసింది వసుధ. సన్న గోల్డ్ గాజులాగ ఉన్న వాచి... అరవింద ఫ్రెండ్ సరస్వతి చేతి నుండి లాగి తగిలించింది.

సరస్వతి నవ్వింది.

'పిన్నీ! దీన్ని ఇప్పుడే కలెక్టర్ అయినట్లు ఊహించుకుంటున్నావే! మెళ్ళో ఆ సన్న గొలుసూ, చేతికి ఈ వాచీ... ఆ చీర కట్టూ, చిన్న బొట్టూ... ఆ హెయిర్ స్టైల్...' – నవ్వి... నవ్వి... – 'పిన్నీ! అది 'ప్రిలిమ్స్' పరీక్షకు వెళ్తున్నది. దిష్టి తీసి పంపించు. మంచి రాంకు రావాలని ప్రార్థించు...' – వసుధ వైపు గౌరవంగా చూస్తూ... 'ఆల్ ది బెస్ట్' అని అరవింద తల మీద చిటిక వేసింది సరస్వతి.

సాయంత్రం స్కూల్ నుండి రాగానే అమ్మ గదిలోకి ఉరకబోయాను. వాచీ చూసుకుంటే అయిదయింది. అరరే ... ఈ రోజు స్కూల్‌లో గంట ఆలస్యం చేసాను. ఎవరో మినిష్టర్ తనిఖీ అన్నారు. నా గదిలో టేబుల్ మీద ఏవో కాగితాలు ఎగురుతూ కనబడ్డవి. సర్దబోతే అవి నా ఆత్మ కథలో రాసుకున్న మూడు పేజీలు.

కాళ్ళూ చేతులూ కడుక్కుని, బట్టలు మార్చుకుని, వంటిట్లో కెళ్ళాను. అమ్మకు ఇష్టమయిన అల్లం టీ చేసుకుని, రెండు 'గుడ్ డే' బిస్కట్లు ప్లేట్‌లో పెట్టుకొని అమ్మ గదిలోకి వెళ్ళి, మెల్లగా మంచం పక్కన కుర్చీలో కూర్చున్నాను.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# ఉత్తర రచన

కథాపీఠం కథ : 'పాపికొండల నడుమ'

చాలా అరుదుగా తటస్థపడే మరీ గొప్ప కథన శిల్పం. ఇతివృత్తమూ అంతే గొప్పది.

రచయితకూ, మీకూ, వసుంధరగారికీ అభినందనలు.

కథ ముందు రచయిత వ్యాఖ్యనే జోడించటంలో వసుంధరగారి విజ్ఞత మెరుపులీనింది.

– విహారి (హైదరాబాదు)

'భకారాగారి నవ్వుల నజరానా' ఒక ఎత్తయితే ఆ దస్తూరీలో చదవగలగడం గొప్ప అనుభూతిని కలిగించింది.

– మంత్రవాది మహేశ్వర్ (హైదరాబాదు)

'రచన' మార్చి నెల సంచిక ఎప్పటివలెనే అలరించింది.

ముఖ్యంగా కె. వివేకానందమూర్తిగారి కథ 'చరిత్ర శిధిలం', దానికి బాపుగారి బొమ్మ, అదే రంగుల్లో ముఖచిత్రంగా వేయడం... అన్నింటినీమించి సవివరణాత్మకంగా సంపాదకుల విశ్లేషణాత్మక సంపాదకీయం... 'రచన' పాఠకుల అదృష్టానికి నిదర్శనం!

ఇంతకంటే ఏం వ్రాయగలను?

– రామకృష్ణ చింతలపాటి (హైదరాబాదు)

జనవరి సంచికలో చాట్ల శ్రీరాములుగారి ఆర్టికల్ చాలా నచ్చింది. I had the good fortune of recording his interview on Hyderabad AIR Programme - *'ఈ వారం అతిథి'.* Felt nostalgic reading about places mentioned in the article (Vidyanagar) as I happened to grow up in that area.

Time to vent my grouse :

Contrary to so many, I was a bit unhappy to see so many pages and issues dedicated to Bapu. Don't get me wrong. I love his work as much as the next fan, but other features got a short shift.

The quality of your/our magazine is as terrific as ever. Thousand thanks to you won't suffice.

*- B. Sarat Jyostna (Chennai)*

*(గత ఏడాది సెప్టెంబరు–అక్టోబరు సంచిక నుంచీ బాపుగారి గురించిన విశేషాలను విస్తృతంగా 'రచన' ప్రచురిస్తున్నది... ఇకమీదట కూడా సాధ్యమైనంతవరకూ ప్రచురిస్తూనే ఉంటుంది. అది మాకు ఇష్టమైనపనే కాకుండా మా విద్యుక్తధర్మం కూడానూ! బాపుగారి గురించి ఇప్పటివరకూ ప్రచురించిన విశేషాలు ఇంతకుముందెన్నడూ ప్రచురింపబడనివీ, అందరికీ అందుబాటులో లేనివీనూ! అలాకాని పక్షంలో మీ అభియోగం నిస్సందేహంగా సరైనదే అవుతుంది. – సం॥*




పదిహేడవసారి 'బాల విహంగవీక్షణ సంపుటి' చదువుతున్నాను.

ఇంత మంచి బహుమతి నిచ్చిన మీకు మరోసారి వందనములు!

– కోనే నాగ వెంకట ఆంజనేయులు (విశాఖపట్టణం)

*(అలా మీచేత అన్నిసార్లు చదివించగలిగింది 'బాల' (ప్రప్రథమ పిల్లల పత్రిక ; 'చందమామ' ఆవిర్భావానికి స్ఫూర్తి) సంపాదకులు – రేడియో అన్నయ్య, అక్కయ్యలైన న్యాయపతి రాఘవరావు, న్యాయపతి కామేశ్వరి గారలు.*

*శ్రీ న్యాయపతి రాఘవరావుగారి శత జయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా 'బాల విహంగ వీక్షణ సంపుటి' 2005లో ప్రచురింపబడింది. అయినా ఇప్పటికీ ఆ సంపుటి కావాలని అడుగుతున్నవారున్నారు. కానీ కాపీలు లేవు.*

*ఆ కారణంగా 'బాల విహంగవీక్షణ సంపుటి' కాపీల కోసం ఇకమీదట అడగవద్దని మనవి!*

*– సంపాదకుడు)*

# మనలో మనిషి

## డాక్టర్ కూచిభట్ల శివరామకృష్ణయ్య



**చా**లా ఏళ్ల క్రితం నాకు నాలుగో, ఐదో ఏళ్ళు. అప్పుడు రెండవ ప్రపంచ యుద్ధం ఘోరంగా జరిగిపోతోందిట. అందుకని ఆంధ్రా యూనివర్సిటీని గుంటూరులో దాచారు. మా నాన్నగారు అందులో లెక్చరర్ కదా!... అందుకని మేము అక్కడ ఉన్నాం. అప్పటికే మా పెద్దనాన్న, దొడ్డమ్మలు లేరు. అందుచేత మా సూరి అన్నయ్య, పూర్ణ అన్నయ్య, రాముడు అన్నయ్య మాతోనే ఉంటున్నారు. మేము నలుగురం కాక నా స్వంత అక్కయ్యలు ఇద్దరు. మొత్తం ఆరుగురిని మా అమ్మ హైరానా పడుతూ పెంచేస్తున్న ఆ రోజుల్లో ఒక పెళ్ళికి మమ్మలిని పిలిచారు. పెళ్లి కొడుకు పేరు సీతా రామాంజనేయులు. పిలిచిన వారి పేర్లు శివరామకిష్టయ్య మావయ్య, వరలక్ష్మి అత్తయ్య. వాళ్ళు నిజానికి మా సూరి పూర్ణ రాముడు అన్నయ్యల మేనమావా, అత్తయ్యలు. అంటే మా దొడ్డమ్మకి అన్నా వదినలు.

అందరితోపాటు నేనూ ఆ పెళ్ళికి వెళ్లాను. ఆ పెళ్ళిలో పెళ్లికూతురు డాన్స్ చేస్తే పెళ్ళికొడుకు మద్దెల వాయించాడు. నాకు చాలా నచ్చింది. గుంటూరులో అల్లా చేయరుట. వాళ్లు మద్రాస్ వాళ్ళుట. "అక్కడ చేస్తారు గామోసు. మరి పిల్లాడి తండ్రి సినిమా నటుడు కదా!" అని అమ్మలక్కలు అనుకున్నారు.

నాకు తెలిసింది ఏమిటంటే మావయ్య సినిమాల్లో వేస్తాడు. అప్పటికి ఒకటో రెండో సినిమాలు చూసి ఉన్నాను. వాటిల్లో పెద్ద పెద్ద విగ్గులు పెట్టుకుని, పాటలు పాడుతారు, డాన్సులు చేస్తారు కదా! ఆ అలవాటు అన్నమాట!

1946 యుద్ధం అయిపోయింది. ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం వెళ్ళిపోయింది. మేమూ వెళ్ళిపోయాం. 1947 కాకినాడలో సూరి అన్నయ్య ఇంజనీరింగ్‌లో చేరాడు (ఆ కాలేజి ఒక సంవత్సరం ముందే ప్రారంభం అయింది). ఇంజినీరింగ్ చదివే వాడికి పెళ్లి అవటంలో ఆశ్చర్యం లేదు కదా! 1948లో అతనికి తెనాలిలో పెళ్లి అయింది. వాళ్ళు వేమూరి వారు. నాకు లండన్‌కి మనకి 5.30 గం. టైం లాగ్ ఉంది అని తెలుసు – మా దగ్గరి వాళ్ళు అప్పటికే చదువులకి ఇంగ్లాండ్ వెళ్లారు కనక. కాని తెనాలి వెళ్ళాక కందుల వారికి, వేమూరి వారికి 3 గంటల టైం లాగ్ ఉంది అని తెలిసింది. మా ఇంట్లో పొద్దున్న 4 గంటలకే గిన్నెలు గిట్టలు గణగణ మోగుతాయి. వాళ్ళ ఇంట్లో అన్నీ 7 కొట్టాకే! మా భోజనాలు 10 గంటలకైతే వాళ్ళవి ఒంటి గంట తరవాత. పొద్దున్న టిఫిన్లు 10కి. అందుకని మా అమ్మ నా లాంటి చిన్న పిల్లల కోసం ఎవరి చేతో ఇడ్డెన్లు (ఇడ్లీలు) తెప్పించింది. ఆ పెళ్ళికి పెళ్లికొడుకు మేనమావ అయిన శివరామకిష్టయ్య వచ్చారు. ఆయన ఆ ఇడ్లీలు చూస్తూనే పరవశించి పోయి, "భాస్కరం! నాక్కూడా పెట్టు... మా తెనాలి ఇడ్లీలు తిని చాలా రోజులయింది" అంటూ చతికిలపడ్డారు. మా అమ్మకి ఆయన అన్నయ్య కదా! అవి

(మిగతా భాగం పత్రికలో చదవండి)

కవన శర్మ

త్వరలో ప్రారంభం!

బీనాదేవి

సరికొత్త

సీరియల్ నవల

మనస్సాక్షి

కొద్ది నెలలలో ప్రారంభం!

అప్రకటిత నవల

రచన

క్రొవ్విడి లక్ష్మన్న

ఆనాటి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథ • అలనాటి బాపు బొమ్మతో...

# జనస్థానం

**మ**హారాణి సుమిత్రాదేవి అంతఃపురంలో చేటీ జనాధ్యక్షురాలు వసుంధర చాలా సంభ్రమంతో మహారాణి సన్నిధానానికి వెళ్లుతున్నది. ఆమె నడకలోని సంభ్రమం పరిచారికా వర్గాన్ని హడలుగొడుతున్నది.

వసుంధర, మహారాణిని సమీపించింది.

సుమిత్రాదేవి వ్యాఘ్రచర్మంచే కప్పబడిన పెద్ద ఆసనంపై కూర్చొని ఉంది. తెల్లని వస్త్రాలను ధరించి, ఆమె వేదిగతాగ్ని జ్వాల వలె పవిత్ర భీకరంగా కన్పిస్తున్నది!

"వసుంధరా! ఏం విశేషం?" అని ప్రశ్న.

"మహారాణీ! చాలా రహస్యమైన విషయాన్ని తమతో మనవి చేయడానికి వచ్చాను"

సుమిత్రాదేవి చుట్టుప్రక్కల ఉన్న పరిచారికావర్గాన్ని సాభిప్రాయంగా చూచింది. అందరూ ఆ చోటు విడిచి జారుకొన్నారు. అంతఃపురం గోడలకు చెవులుంటాయన్న సత్యం వసుంధర వంటి అనుభవజ్ఞులకు తెలియని విషయం కాదు. ఆమె మహారాణికి దగ్గరగా వెళ్లి, శ్వాస తగలనీయకుండా హస్తతలాన్ని అడ్డంగా పెట్టుకొని, మహారాణి చెవిలో గుసగుసలాడింది.

"హా! ఎప్పటి నుంచి?" అని అడిగింది సుమిత్రాదేవి. ఆ ధ్వనిలో ఆందోళన, భయం, శోకం మిళితమై ఉన్నాయి.

"ఈ రోజే తెలిసింది"

"మరెవరికైనా ఈ విషయం తెలుసా?"

"బ్రహ్మకి కూడ తెలియదు, మహారాణీ?"

"వసుంధరా! నేను భగవాన్ వసిష్ఠులవారిని రహస్యంగా చూడాలి"

"చిత్తం, మహారాణి! నేనే రహస్యంగా వెళ్లి తీసుకొని వస్తాను"

✪ ✪ ✪

ఆనాడు మధ్యాహ్నం మైత్రావరుణి వసిష్ఠ మహర్షి సుమిత్రా సదనానికి వెళ్లారు. సుమిత్రాదేవి గురు సన్నిధానంలో వసుంధర చెప్పిన రహస్య వృత్తాంతాన్ని చెప్పింది.

వసిష్ఠ మహర్షి సావధానంగా అంతా విన్నారు.

"రాజమాతా! ఇలాంటి సందర్భాల్లో మనం కఠినమైన రాజనీతిని అవలంబించాలి. వసుంధర, నీవు, నేను – ఈ ముగ్గురికి తక్క ఈ విషయం ఎవరికీ తెలియకూడదు. ఇదంతా సుఖాంతంగానే పరిణమిస్తుందని నా అంతరాత్మ చెబుతున్నది. ఈ సాయంకాలమే ఒక ప్రకటన చేయించాలి. ప్రకటన ఈ విధంగా ఉండాలి : *'యువరాణి ఊర్మిళ దీర్ఘమైన యోగనిద్రలో ఉంది. కాబట్టి లక్ష్మణాపతి సౌధం దగ్గర ఎట్టి శబ్దమూ ఎవరును చేయరాదు. చేటీ జనాధ్యక్షురాలు వసుంధర తక్క మరెవరును సౌధంలోనికి వెళ్లకూడదు. అలా వెళ్లడానికి ప్రయత్నించినవారు కఠినంగా శిక్షింపబడుతారు. ఇదే శ్రీరామ పాదుకా ప్రతినిధి యువరాజు శత్రుఘ్నుని రాజశాసనం'* అని"

"మహాత్మా! మీరు చెప్పినట్లే చేస్తాను. కాని శత్రుఘ్న కుమారుని..." అని మాట మధ్య ఆపేసింది, సుమిత్రాదేవి.

"రాజమాతా! ఆ పనిని నేను నెరవేరుస్తాను"

భగవాన్ వసిష్ఠ మహర్షి వెళ్లిపోయారు.

మర్నాడు ప్రొద్దున్నే రాజశాసనం ప్రకటించబడింది.

✪ ✪ ✪

"లక్ష్మణా! ఇదో, చూడు, గౌతమి గమన విన్యాసం ఎంత మనోహరంగా కన్పడుతున్నదో! ఒకచోట ఎగిరి గంతులు వేస్తున్నది. వేరొకచోట స్థాయీ భావాన్ని పొందిన గాన ప్రవాహం వలె గంభీరంగా నడుస్తున్నది. ఇక్కడ చూడు. తాళగతులను అవగాహన చేసుకొన్న మహానర్తకి వలె సుళ్లు తిరిగి భీకర ఘట్టనలతో రాళ్లపై నుండి దొర్లు

**వాసిష్ఠ**



తున్నది! ఈ ప్రాంతంలోనే చదువైన స్థలం చూచి మనం ఆశ్రమ నిర్మాణం చేసుకొంటే బాగుంటుంది. ఏం, సీతా, నీ వేమంటావు?"

సీతాదేవి కోదండపాణి కోదండాన్ని నల్లని ఆకుపసరుతో బాగా రుద్ది మెరుగు దిద్దుతూ, తన మనోహరుని చూసి, "ప్రాణనాథా! మీ కంటికి ఏది ఇంపుగా ఉంటుందో అది నా కంటికి శతాధిక మాధుర్యాన్ని చేకూర్చేదిగా ఉంటుంది. ఈ ప్రాంతం ఎంతో రమణీయంగా ఉంది!" అని అన్నది.

లక్ష్మణుడు గండ్రగొడ్డలిని చే ధరించి భూమిని చదును చేయడానికి పూనుకొన్నాడు.

ఇంతలో మధురాతిమధురమైన వేణునాదం వాయు మండలంలో అలలను లేపుతూ వారి కర్ణ కుహరాల్లో ప్రవహించింది. ఎంతో కమ్మగా ఉంది ఆ నాదం!

"చూచావా, సీతా! విధాత అద్భుత సృష్టి. సామాన్యమైన వేణు దండంలో ఎంత తీపైన నాదం ఉబుకుతుందో! అదే వేణు దండం మంత్రపూతమైనప్పుడు నిప్పులు క్రక్కుతుంది. ప్రళయాన్ని కూడ రేపుతుంది" అని అంటూ లక్ష్మణుని వైపు తిరిగి, శ్రీరాముడు, "లక్ష్మణా! వెళ్లి ఆ గానం ఎవరి వాయుపూరితంలోంచి నిర్గమిస్తూందో చూచుకొని రా. ఆ బండరాతి మీద మేమిద్దరం నీ రాకను ఎదురు చూస్తూ కూర్చుంటాం" అన్నాడు.

లక్ష్మణుడు మితభాషి. వానికి వదినె, అన్న - వీరిద్దరూ దైవస్వరూపులు. వారి ఆజ్ఞ వానికి శిరసా ధార్యం.

వెంటనే శబ్దం వస్తున్న దిక్కును అనుసరించి వెళ్లడానికి తయారయ్యాడు.

"లక్ష్మణా! ఈ గోదావరికి అవతల ప్రదేశమంతా జన స్థాన రాజ్యానికి సంబంధించినది. రాక్షసరాజు ఖరుడు దాన్ని కఠినంగా పాలిస్తున్నట్లు ఇచ్చట ఋషిగణం చెప్పిన మాటను మరచిపోవద్దు. ఈ శబ్దం ఒకవేళ రాక్షసమాయగా ఉండనూ వచ్చు" అన్నాడు రాఘవుడు.

"అన్నయ్యా! మీ తమ్ముని భుజబలాన్ని శంకిస్తున్నారా?" - వాని వృషభాక్షముల్లో ఎరుపు జీర మెరసింది.

శ్రీరాముడు మందహాసం చేశాడు.

సీతాదేవి ఓరకంటితో సాక్షేపంగా భర్తవైపు చూచింది.

"సౌమిత్రీ, కాదయ్యా. వట్టి చేతుల్తో వెళ్లుతుంటే చెప్పాను. ఆయుధధారివై వెళ్లవోయ్!"

లక్ష్మణుడు రామాజ్ఞను శిరసావహించి వెళ్లాడు.

✪ ✪ ✪

ఒక నల్లని యువతి గుబురుగా పెరిగిన అశోక వృక్షం క్రింద రాతిపై కూర్చొని ఉంది. ఆమె వేణువును పూరిస్తు

కర్తవ్య నిర్వహణానికి మించిన ఉత్తమ ధర్మమేమీ లేదు.
సాఫల్యం సిద్ధించితే జీవితం తరిస్తుంది.
సతీపతులలో ఒకరు ఆ విధంగా కట్టుబడినప్పుడు
రెండవ వారి కర్తవ్యం ఏమిటి?





న్నది. ఆమె మైకట్టు, అవయవాల్లో పొంగి పొరలుతూన్న లావణ్యఝరి – ఇవి ఆ యువతి వయస్సును కప్పి ఉంచుతున్నాయి. ఆమె స్తన మిథునం చక్రవాక మిథునం వలె అన్యోన్యం బుజ్జగించుకొంటూ, వీపున ముడివేయబడిన నల్లని ఉత్తరీయంచే బాగా బిగింపబడి ఉంది. కుచ్చెళ్లుపోసి కట్టుకొన్న నల్లని వస్త్రం ఆమె కటి ప్రదేశం నుంచి విరివిగా వ్రేలాడుతున్నది. నల్లని ఉత్తరీయాన్ని వల్లెవాటుగా వేసుకొని ఉంది ఆమె. ఆమె కండ్లు నల్లకలువ మొగ్గల్లాగు సోగదేరి చూడసొంపుగా ఉన్నాయి. ఆమె ముక్కు కండ్లను భజిస్తున్న సంపంగి పువ్వువలె కన్పిస్తున్నది. ఆమె నుదుటిపై ఎర్రని సింధూర తిలకం రాణిస్తున్నది. ఆమె భుజదండాలు సౌకుమార్యాన్ని ఒలకపోస్తున్నా, అంతస్సారం కలవై కన్పడుతున్నాయి.

లక్ష్మణుడు ఆమెను చూచాడు. 'లోకమాత కాళీదేవిగాని కాదుగదా!' అని సందేహించాడు.

"మాతా! నీవు ఎవరవు?" అనే ప్రశ్న ఆ యువతి వాదో పాసనను కలంచింది.

ఆమె లేచి నిలబడింది. ఆమె మంచి ఎత్తరి. మెళ్లో ఒంటిపేట ముత్యాలసరం ఆమె నల్లని శరీరంపై జిగజిగ మెరుస్తున్నది. మెళ్లో నల్లపూసల కుత్తిగంటు కన్పించక పోయినా, దానిలోని బంగారు తళతళమని మెరుస్తున్నది. ఆమె ముంజేతి శంఖవలయాల్లోని చిరుమువ్వలు గల్లు గల్లుమని మ్రోగుతున్నాయి.

ఆమె లక్ష్మణుని చూచి ముఖం దించేసుకొంది. క్రిందికి వంగి బండరాతిపై సుద్దముక్కతో – "నా పేరు నీలి" అని వ్రాసింది.

లక్ష్మణుడు నవ్వాడు.

"బాగు. విజ్ఞులు నీలిమాకాశాన్నే 'అదితి' అని చెబుతారు. దాన్నే 'దేవమాత' అని కూడా పేర్కొన్నారు. నా కంటికి ఓ నీలీ – నీవు దేవమాత అదితివిగా కన్పిస్తున్నావు!" అని చెప్పాడు తృప్తిగా ఆమెనే చూస్తూ.

నీలి బండరాతిపై కొన్ని పంక్తుల్ని వ్రాసింది.

"నేనేమీ అంత గొప్పదాన్ని కాను. పచ్చి రక్త మాంసాలతో కూడిన మానవిని. నన్ను మీరు గౌరవించనక్కరలేదు. నేనొక విషాద స్త్రీని. మీ చరణదాసిని"

'చరణదాసిని' అన్న మాటని విని సౌమిత్రి కంపించాడు. క్రోధంతో వాని ముఖం గైరిక ధాతువులె ప్రకాశించింది.

"నీలీ! ఆ పదాన్ని ఉపసంహరించుకో. నేను వివాహితుణ్ణి!"

నీలి నవ్వింది.

వ్రాసిన వాటిని చెరిపి తిరుగ ఇలా వ్రాసింది :

"ప్రభూ! మీకెందుకు కోపం. ఆ పదాన్ని తుడిచేశాను లెండి. నేనూ వివాహిత స్త్రీనే! కాబట్టి నా మాటలో చెడు ఉద్దేశం లేదు"

"నీలీ! సంతోషించాను. నీవు ఒంటరిగా ఇక్కడికి ఎందుకొచ్చావు? ఏమి, నీవు మాట్లాడలేవా?"

నీలి మరల ఇలా వ్రాసింది :

"ప్రభూ! నేను మూగదాన్ని. అయినా కొద్దిపాటి చదువుకొన్నాను. నా అన్న ఇక్కడికి యాభై యోజనాల దూరంలో ఉన్నాడు. అంటే పంపాసరోవరం దగ్గరన్నమాట. భగవత్స్వరూపులైన మీ సేవ చేయాలని నాకు బుద్ధి పుట్టింది. నా అన్న దానికి సమ్మతించాడు. నేను మీ నివాసం కొరకు ఇక్కడికి శతపథ దూరంలో ఆశ్రమ నిర్మాణం చేశాను. మీరు దాన్ని పావనం చేయాలని నా ప్రార్థన"

"నీ భర్త ఒప్పుకొన్నాడా?"

నీలి నిశ్శబ్దమైన నిండు నవ్వును ప్రదర్శించింది.

ఆమె కండ్లు మిలమిలమని మెరిసిపోయాయి.

'భర్తంటే స్త్రీకి అపూర్వమైన వస్తువ కాబోలు. భర్త పేరు వినగానే ఈ నల్లని పిల్ల ఎంత చక్కగా నవ్వింది! కండ్లలో ఎంత ఆనందం తాండవించింది!' అని లోలోపలనే తలంచాడు సౌమిత్రి.

నీలి మరల వ్రాసింది :

"నా భర్త విరాగి, మునివృత్తిలో ఉన్నారు. నేను మూగదాన్ని కదా?"

నీలి కండ్లు చెమర్చాయి.

అనుతాపంచే సౌమిత్రి ముఖం వాడింది.

"నీలీ! నీ భర్త చర్య సమర్థనీయం కాజాలదు. నీవు మూగదానవైనా, నీ సౌందర్యంలో మాధుర్యం ఉంది"

(మిగతా భాగం పత్రికలో చదవండి)

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020